


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 105 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | ఆదివారం 21 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :105 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | SUN 21 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృద్ధికి బాటలు వేస్తాయి

- అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం
- వ్యక్తిగత శుభ్రత, ఆత్మవిశ్వాసం పెంచడమే కార్యక్రమ లక్ష్యం
- పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:**చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా



అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల

వివరాలు 2లో..




## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- తాడేపల్లిలో వైరల్ అవుతున్న కటౌట్!
- నేడు వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు
- సమరశంఖం పూరిస్తున్న జగన్‌తో పాటు కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు

**పెన్ పవర్ డెస్క్:**అధికారం పోయినప్పటికీ చెక్కుచెదరని స్నేహంవైసీపీ అధినేత జగన్ నేడు పుట్టినరో జును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భం గా ఆయన నివాసం

వివరాలు 2లో..

## మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు



- పీపీపీపై జగన్‌ది ద్వంద్వ వైఖరని మంత్రి సవిత విమర్శ
- ఢిల్లీలో ఎంపీల మద్దతు, ఇక్కడ గల్లీ రాజకీయాలని ఎద్దేవా
- కోడి కత్తి, గులకరాయి డ్రామాల్లాగే సంతకాల డ్రామా అని ఫైర్
- మెడికల్ కాలేజీలను పీపీపీలోనే పూర్తి చేస్తామని స్పష్టీకరణ
- అభివృద్ధికి అడ్డుపడితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతారని హెచ్చరిక

వివరాలు 2లో..




## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

- 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్
- ఉభయ గోదావరి జిల్లాలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- పవన్ కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అభినందనలు
- లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర ఐటీ, మానవ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# జగన్ ఆ రిస్క్ తీసుకుంటారా? అందులో నిజమెంత?

వైసీపీ అధినేత జగన్ అనేక మంది నాయకులను వచ్చే ఎన్నికలలో పక్కన పెట్టేస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కొడాలి నాని, ఆర్కే రోజా, ఆళ్ల రామకృషా?రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విడదల రజని ఇలా అనేక మంది నేతలకు ఈ సారి నియోజకవర్గాలను మార్చడమో... లేక పక్కన పెట్టడమో చేస్తారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తుంది. చాలా నియోజకవర్గాల్లో జగన్ సీనియర్ నేతలకు ప్రత్యామ్నాయంగా యువ నేతల కోసం చూస్తున్నారని అంటున్నారు. అందులో నిజమెంత అన్నది మాత్రం వైసీపీ నేతలు చెప్పకపోయినా.. 2029 ఎన్నికల్లో మాత్రం జగన్ అలాంటి సాహసం చేయకపోవచ్చన్న అభిప్రాయం మాత్రం బలంగా పార్టీ లోనే వినపడుతుంది.

**మొన్నటిఎన్నికల్లోనే...**

2024 ఎన్నికల్లోనే మంత్రులను, ముఖ్యమైన నేతలను నియోజకవర్గాలను మార్చి జగన్ చేతులు కాల్చుకున్నారు. ఈసారి కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నగిరి నియోజకవర్గానికి, ఆళ్ల రామక ృషా?రెడ్డిని సత్తెనపల్లికి, విడదల రజనీని రేపల్లెకు పంపాలని దాదాపు డిసైడ్ అయ్యారన్న ప్రచారం ఉంది. ఇక ఆర్కే రోజాకు ఈసారి ఎక్కడా సీటు ఇవ్వకుండా అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఇస్తారంటున్నారు. ఇందులో నిజం లేదని చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ యా నియోజకర్గాల్లో ఆ నేతలు విపరీతంగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. కొత్త నాయకత్వం వస్తే మళ్లీ రెండు గ్రూపులవుతాయి. అందువల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైగా ఈ నేతల వల్ల పార్టీకి నష్టమేమీ లేదని, అటువంటి వారిని ఎందుకు తప్పిస్తారన్న ప్రశ్న ఎదురవుతుంది.

**కావాలనే ప్రచారమా?**

వైసీపీని బద్నాం చేయడానికి కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దంటూ నేతలకు వైఎస్ జగన్ ఇటీవల వారికే స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయాలని, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ఆందోళనకు దిగాలని జగన్ వారికి సూచించినట్లు సమాచారం. క్యాడర్ ను కూడా కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలస్తే టిక్కెట్ అదే వస్తుందని జగన్ చెబుతుండటంతో వారికి భరోసా వస్తుందట. పెద్దిరెడ్డినే తీసుకుంటే ఆయన తన నియోజకవర్గమైన పుంగనూరును వదిలపెట్టి బయటకు వచ్చే ప్రసక్తి ఉండదని చెబుతున్నారు. అలాగే కొడాలి నానిని మించిన నేత గుడివాడలో దొరకడం కూడా వైసీపీకి కష్టమే అవుతుందని, అందువల్ల జగన్ ఆ రిస్క్ ఎందుకు తీసుకుంటారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నటాక్.

# చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి

- మొదటి పేజి తరువాయి

విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు.రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు.త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'డైవర్షన్' రాజకీయాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల విషయంలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై వైసీపీది ద్వంద్వ వైఖరని, వారి ఎంపీలు ఢిల్లీలో మద్దతుగా సంతకాలు పెట్టి, ఇక్కడ గల్లీలో జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు.గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని సవిత ఎద్దేవా చేశారు. "ప్రజలు మీ నాటకాలను గ్రహించి, మిమ్మల్ని రాజకీయాల నుంచి డైవర్షన్ చేసి ఇంటికి పంపారు. చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మేం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం" అని ఆమె అన్నారు. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖర్చు చేసింది సున్నా అని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.1,550 కోట్ల నిధులతోనే పనులు మొదలుపెట్టి మధ్యలో వదిలేశారని, దీనిపై త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి లెక్కలతో వాస్తవాలు బయటపెడతారని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సవిత స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి జరుగుతుంటే దానిపై కూడా విషం చిమ్మడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానం ఇతర రాష్ట్రాల్లో ఎలా విజయవంతమైందో మీకు తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు" అని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడం, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి అప్పులు పుట్టకుండా చేయడం వంటి చర్యలతో జగన్ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మారుతున్నారని ఆమె హెచ్చరించారు. "మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మని పరిస్థితి ఉందంటే మీ వ్యక్తిత్వం ఏంటో ప్రజలు అర్థం చేసుకున్నారు" అని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి సవిత వివరించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. "మీరు ప్రజావేదికను కూల్చి, పోలవరాన్ని పాడుబెట్టి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేశారు. కానీ మేము వాటిని పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలుపెట్టిన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు."ముప్పై ఏళ్లు నేనే సీఎం అని విర్రవీగిన మీకు, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే మీ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. మీ చాప్టర్ క్లోజ్ అయిపోయింది. ఇప్పటికైనా భ్రమల నుంచి బయటకు వచ్చి, అభివృద్ధికి సలహాలు ఇవ్వండి. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో పూర్తి చేసి తీరుతాం. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా లక్ష్యం" అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

- మొదటి పేజి తరువాయి

వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మంత్రి లోకేశ్ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పారు."ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు.

# ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు... దీనిని ఆ దేశాలు గుర్తించాలి

అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని, ఈ విషయాన్ని శక్తిమంతమైన దేశాలు గుర్తించాలని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు.ప్రపంచీకరణ మన ఆలోచన విధానంలో, పని విధానంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. అధికారం అనే పదానికి ఎన్నో అర్థాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయని అన్నారు. ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రపంచాధిపత్యం కలిగిన దేశాలు గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంటుందని వ్యాఖ్యానించారు. భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకెళ్లాల్సిన అవశ్యకతను ఆయన గుర్తు చేశారు.

# బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ.. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని నాడియా లో జరిగిన ర్యాలీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేక పోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు.మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)పై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు."20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# అమరావతిలో జెన్ జీ పోస్టాఫీసు ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని

ఇండియా పోస్టు ఆధునికీకరణ దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతిలోని వీఐటీ-ఏపీ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'జెన్ జెడ్' సబ్ పోస్టాఫీస్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లలో పోస్టల్ వ్యవస్థను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా ఈ కొత్త పోస్టాఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (చీ×ఐ) సహకారంతో ప్రత్యేకంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ పోస్టాఫీస్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ ఆధునిక సబ్ పోస్టాఫీస్ ద్వారా క్యాంపస్‌లోని వేలాది మంది విద్యార్థులకు వేగవంతమైన, సమగ్రమైన సేవలు అందుతాయని వివరించారు. కేవలం విద్యార్థులకే కాకుండా, దీని పరిధిలోని ఐదు బ్రాంచ్ పోస్టాఫీస్‌లకు కూడా ఇది సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.డిజిటల్ తరం అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్టును పునరావిష్కరించే ప్రయత్నంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఇండియా పోస్టు నిబద్ధతను, ఆధునిక సేవలను ప్రతిబింబిస్తోందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

# జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

- మొదటి పేజి తరువాయి

ఉండే తాడేపల్లిలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ఓ కటౌట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ కనిపించడమే దీనికి కారణం.జగన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జగన్ సమరశంఖం పూరిస్తుండగా, ఆయన వెనుక కేసీఆర్, కేటీఆర్ చిరునవ్వులు చిందిస్తున్నట్లుగా ఉంది. ఈ అనూహ్యమైన కాంబినేషన్ చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.2019లో జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కేసీఆర్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. చంద్రబాబు వీరికి ఉమ్మడి రాజకీయ ప్రత్యర్థి కావడంతో ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరికొకరు సహకరించుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ హాజరుకావడం, ఇటీవలే కేసీఆర్‌కు హిప్ సర్జరీ జరిగినప్పుడు జగన్ స్వయంగా హైదరాబాద్ వెళ్లి పరామర్శించడం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ కావడంతో, దశాబ్దాలుగా సాగుతున్న విచారణ మరింత ఆలస్యం కానుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా ఉన్న రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయమూర్తిగా పట్టాభిరామారావును నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత న్యాయమూర్తి ఈ నెల 22వ తేదీ తర్వాత రిలీవ్ కానుండగా, 29వ తేదీలోపు కొత్త న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టే న్యాయమూర్తి కేసును మళ్లీ మొదటి నుంచి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇది విచారణ ప్రక్రియపై ప్రభావం చూపిస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.గతంలో కూడా పలుమార్లు న్యాయమూర్తులు మారడం వల్ల జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ కేసులో దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్ల విచారణే ఇంకా పూర్తికాలేదు. ప్రధాన కేసు ట్రయల్ దశకు వెళ్లకుండా ఈ పిటిషన్లు అడ్డంకిగా ఉన్నాయని, వ్యూహాత్మకంగానే కేసులో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కేసును వేగంగా విచారించి తీర్పు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆచరణలో అవి అమలు కావడం లేదు. తాజా పరిణామంతో విచారణ ఎప్పుడు పూర్తవుతుందనే అంశంపై మళ్లీ అనిశ్చితి నెలకొంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే న్యాయమూర్తి అయినా విచారణను వేగవంతం చేస్తారా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ముఖ్యమంత్రి అనకాపల్లి జిల్లా పర్యటన విజయవంతం

## కట్టుదిట్టమైన బందోబస్తు పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య విజయవంతంగా ముగిసింది. కశింకోట మండలం తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం ఉగ్గినపాలెం జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బలగాలు సమన్వయంతో విధులు నిర్వహించడంతో పర్యటన ప్రశాంతంగా సాగింది.

ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మరియు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో పోలీసు సిబ్బంది చూపిన అంకితభావం ప్రశంసనీయం అన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ శాఖల సహకారం కూడా పర్యటన సాఫీగా జరిగేందుకు దోహదపడిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొన్న అన్ని స్థాయిల పోలీసు అధికారులకు, సిబ్బందికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రికి హెలిప్యాడ్ వద్ద పలువురు ప్రముఖులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఉమ్మడి విశాఖ జిల్లాల డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర బాబు తదితరులు ఉన్నారు. మొత్తంగా ముఖ్యమంత్రి పర్యటన జిల్లా యంత్రాంగం సమన్వయంతో విజయవంతంగా ముగియడంతో అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ మరోసారి తమ సామర్థ్యాన్ని చాటుకుంది.

# జనహృదయనేత జగన్ జన్మదిన వేడుకలు



- 29 వ వార్డులో పండుగ వాతావరణం
- కేక్ కటింగ్, మహిళలకు చీరల పంపిణీ
- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, జనహృద యనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మ దిన వేడుకలు విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 29వ వార్డులో ఘనంగా జరిగాయి. వార్డు అధ్యక్షుడు పీతల వాసు, రాష్ట్ర యువజ న కార్యదర్శి కనకల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమా ర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీతో కలిసి ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానుల మధ్య అధినేత జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణే ష్ కుమార్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకుడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిగతంగా ప్రజల నరనరాల్లో అభిమానాన్ని నింపుకున్న నాయకుడని అన్నారు. పీతల వాసు ఆధ్వర్యం లో దక్షిణ నియోజకవర్గంలో ముందస్తుగా జన్మ దిన వేడుకలు ప్రారంభమయ్యాయని తెలి పారు. నేడు నియోజకవర్గమంతటా వాడ వాడ ల జగనన్న జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వ హించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే హోర్డింగులు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేశామని, రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొన న్నదని అన్నారు. జగనన్న ఆయురారోగ్యాల తో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బెవర మహేష్, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి, %=×% జిల్లా సెక్రటరీ అరుగుల రాజ్ కుమార్, సిటీ యూత్ సెక్రటరీలు అదప శివ, తమ్మినేని శ్రీను, ఎలమంచిలి సంతోష్, సిటీ మహిళా జనరల్ సెక్రటరీలు, బీసీ సెల్ ప్రెసిడెంట్ బొండాడ వెంకటరావు, కొయ్య చిన్ని, ఉరికిరి శివ పండు, ఇల్లిపిల్లి శ్రీనివాస్, సారిపల్లి రమనేశ్వరరావు, నీలాపు లక్ష్మి, లంకె మహేశ్వరి, మేడిశెట్టి రూప, బోర వెంకటలక్ష్మి, ఫైబోటి శివ, సతీష్, పడాల సూర్య, కోట ఆనంద ప్రసాద్, బొడ్డు ధనరాజ్, సారిపిల్లి శివ, వడ్డాది శివ, చందక భాస్కరరావు, కరీం, గండివలస పెంటయ్య, పీతల వినయ్, గొల్లగాని మధు, ఆబోతుల వెంకటరమణ, మేడపాటి సుబ్బారెడ్డి తదితర పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజావిశ్వాసం కోల్పోయింది గుడివాడ అమర్నాధ్

## విశాఖలో భూదోపిడీ, అప్పుల పాలనపై వైయస్సార్సీపీ నేత ఘాటు విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**కేవలం 18 నెలల పాలనలోనే కూటమి ప్రభు త్వం ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్య క్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తమ పాలనపై ప్రజల నుంచి పాజిటివ్ అవుట్‌పుట్ రావడం లేదని సీఎం చం ద్రబాబు నాయుడు స్వయంగా కలెక్టర్ల కాన్ఫ రెన్స్‌లో అంగీకరించడమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు కూడా పూర్తికాకముందే ప్రజల విశ్వా సాన్ని కోల్పోయిన తొలి ప్రభుత్వం ఇదేనని అమర్నాధ్ స్పష్టం చేశారు. ఏ రోజు కా రోజు అప్పు, లేదంటే కొడుకు గురించి డప్పు కొట్టడమే చంద్రబాబు దినచర్యగా మారిందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.రూ. 2.75 లక్షల కోట్ల అప్పు ఫలితం శూన్యం గత 18 నెల ల్లో రోజుకు సగటున రూ.500 కోట్లు చొప్పున ప్రభుత్వం రూ. 2.75 లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ప్రభుత్వాలు అప్పు చేస్తే అది ఆస్తుల రూపంలోనో, ప్రజా సంక్షేమంలోనో కనిపించాల న్నారు. కానీ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కనిపించడం లేదని, 50 శాతం ప్రజల అసంతృప్తే దీనికి నిదర్శనమని అన్నారు.

ప్రముఖ కంపెనీల పేరుతో విశాఖ లో భూదోపిడీ విశాఖపట్నంలో ప్రముఖ ఐటీ కంపెనీల పేరుతో భారీ భూదోపిడీ జరుగు తోందని అమర్నాధ్ ఆరోపించారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఉద్యోగాలిచ్చే కంపెనీలకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయించడం తప్పుకాదన్న ఆయన, అదే ముసుగులో ప్రైవే ట్ రియల్ ఎస్టేట్ సంస్థలకు కారుచౌకగా భూ ములు కట్టబెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. హిల్ నెంబరు 4లో ఎకరా రూ.30 నుంచి రూ .50 కోట్ల విలువ చేసే భూమిని కేవలం రూ.50 లక్షల నుంచి రూ.1 కోటికి కేటాయించడం దోపి డీ కాదా అని ప్రశ్నించారు. ఈ అంశంపై న్యా యమూర్తులు కూడా సందేహాలు వ్యక్తం చేశారని గుర్తుచేశారు.రియల్ ఎస్టేట్ సంస్థలకు అన్యాయమైన మినహా యింపులు ఉద్యోగాలు సృష్టించని రియల్ ఎస్టేట్ సంస్థలకు తక్కువ ధరలకు భూములు ఇవ్వడమే కాకుండా, నిర్మాణ ఖర్చుల్లో చదరపు అడుగుకు రూ.2 వేల వరకు ప్రభుత్వం చెల్లించడం ఆశ్చర్యక రమన్నారు. అంతేకాదు, ఆయా భూముల్లో రెసిడెన్షియల్ యాక్టివిటీస్‌కు కూడా అనుమ తులు ఇచ్చి, అపార్ట్‌మెంట్లు, విల్లాలు నిర్మించి అమ్ముకునే స్వేచ్ఛ కల్పించడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రజా వ్యతిరేకత ఖాయం అధికా రంలోకి వచ్చిన తొలి రెండే ళ్లలో సాధారణంగా ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండదని, అలాంటిది 18 నెలల్లోనే ప్రజలు మెచ్చుకోవడం లేదని సీఎం స్వయంగా చెప్పడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారని అమర్నాధ్ అన్నారు. ప్రభుత్వ ప్రతినిధుల భూసెటిల్‌మెం ట్లపై ప్రజలే నిలదీసే రోజు తప్పకుండా వస్తుంద ని హెచ్చరించారు.

ప్రజలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వమే కంచే చేను మేసిన ట్లు" వ్యవహరిస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని స్పష్టం చేశారు. ఆ రోజు చట్టం ముందు దోషు లుగా నిలబడాల్సి వస్తుందని సీఎం చంద్రబా బు, ఆయన కుమారుడు లోకేష్‌తో పాటు బాధ్యులందరికీ హెచ్చరిక చేశారు.

# వ్యర్థాలను సంపదగా మార్చాలి



పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకం
స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో
జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు

**విశాఖ దక్షిణం పెన్ పవర్, డిసెంబర్ 20 :**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములై, వ్యర్థాల నుంచే సంపద సృష్టించే దిశగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు.మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్కే బీచ్, కాళీమాత ఆలయం సమీపంలో నిర్వహించిన "దూజూజూశీతీబఅఔఅవం అఅ ్థవ జుఅజఅతీశీఅవత్ నావఓశీతీ%" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జీవీ ఎంసీ స్టాల్స్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా ఒక థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ లో పర్యావరణ సంరక్షణలో ఉన్న అవకాశాలపై చర్చించామని చెప్పారు. కొబ్బరి చిప్పలు, వేస్ట్ పేపర్, ఈ–వేస్ట్ వంటి వాటిని రీసైకిల్ చేస్తే ఆదా యం పొందడమే కాకుండా కాలుష్యం తగ్గుతుం దన్నారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, మెటీరియల్ రికవరీ, సర్క్యులర్ ఎకానమీపై దృష్టి పెట్టాలని సూచించారు. చెత్తను కాల్చడం వల్ల గాలి కా లుష్యం పెరుగుతోందని, ఎయిర్ క్వాలిటీ ఇం డెక్స్ ప్రమాదకర స్థాయికి చేరుతోందన్నారు.ప్రతి కుటుంబం చెత్తను సక్రమంగా వేరు చేసి శాని టేషన్ సిబ్బందికి అప్పగించాలని, ప్రభుత్వంతో పాటు ప్రజలు కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన నగ రం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం పోస్టర్ ఆవిష్కరించి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సాధనకై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్, అధికా రులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా డిసెంబర్ 23,24 పీసా మహోత్సవాలు

## కాలుష్య నియంత్రణకు ప్రత్యేక కమిటీ కలెక్టర్ కఠిన ఆదేశాలు



**విశాఖ దక్షిణం పెన్ పవర్, డిసెంబర్ 20 :**విశాఖ నగరంలో డిసెంబర్ 23, 24 తేదీల్లో 'పీసా మహోత్సవాలు' అత్యంత ఘనంగా నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలతో పాటు, నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పలు కఠిన చర్యలు అమలు చేయనున్నట్లు ఆయన వెల్ల డించారు.శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి హాల్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీ రాజ్ చట్టం1996 విస్తరణకు గుర్తుగా ఈ మహోత్సవాలను విశాఖ పోర్ట్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని 10 రాష్ట్రాల నుంచి గిరిజన ప్రతి ని ధులు, అధికారులు హాజరవుతారని చెప్పారు.

డిసెంబర్ 23వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో 10 కే రన్ నిర్వహించనున్నట్లు, అలాగే పోర్ట్ స్టేడి యంలో కబడ్డీ, విలువిద్య పోటీలు ఉంటాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, హస్తక ళలు, గిరిజన సంప్రదాయ ఆహార పదార్థాలతో కూడిన 70 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని, అందులో 15 స్టాల్స్ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లోని 10 గ్రామాల్లో నేరుగా గ్రామ సభలు నిర్వ హించి, పీసా చట్టం అమలుపై చర్చలు జరు గుతాయని చెప్పారు. ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చే యాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఇదిలా ఉండగా, నగరంలో గాలి నాణ్యత సూచీ 250 దాటిన నేపథ్యంలో కాలుష్య నివారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నగర పరిధిలో చెత్తను తగులబెడితే కఠిన చర్యలు తీసుకుం టామని, ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను తప్ప నిసరిగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అం దించాలని సూచించారు.కొత్త భవనాల ని ర్మాణ ప్రాంతాల్లో గ్రీన్ కర్టెన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేసే వారి కి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించా రు. అక్రమంగా భవన వ్యర్థాలను తరలించే వా హనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్ట రీల్లో పొగ నియంత్రణ, బొగ్గు నిల్వల నిర్వహణ పై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిరంతర తనిఖీలు చేపడతారని తెలిపారు.

15 ఏళ్లు దాటిన పాత వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు, సిగ్నల్స్ వద్ద ఇంజిన్ ఆఫ్ చేయాలనే అంశంపై వాలంటీర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. హైవే పనుల వద్ద దుమ్ము లేవకుండా నీళ్లు చల్లడం, కేబుల్ పనుల కోసం తవ్విన గుంతల ను వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల పై కూడా తరచూ తనిఖీలు నిర్వహించాలని అ ధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

విశాఖను కాలుష్యరహిత నగరంగా మార్చేందు కు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ

**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 20**:జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో వాడపల్లి సుబ్బరాజు వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రసాద్ రాజు లావణ్య, అప్పలరాజు రాధా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెదగంట్యాడ సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్, విగ్రహ దాత పెంటకోట నాగేశ్వరరావు పాల్గొని ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష ప్రసాద్ రాజుచేసినవారికి

స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. డిసెంబర్ 16వ తేదీ నుండి ధనుర్మాసం ప్రారంభం కావున 16వ తేదీ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సుదర్శన నరసింహ హోమం నిర్వహించబడును అని నిర్వాహకులు తెలియజేశారు. ప్రతి శనివారం



అన్నమాచార్య కీర్తనలు ఆలపిస్తున్న లాభాల దుర్గాప్రసాద్ భవాని. ఈ కార్యక్రమంలో తుంపాల వెంకటేష్, చిన్న సూర్య కుమారి, పెంటకోట రాజు,గౌరుసు రామలక్ష్మి,పద్మ , లక్ష్మమ్మ, రమ, నాగమణి,కాంతమ్మ, చిన్నములు, మంగమ్మ, చిట్టమ్మ, దసరత్ సింగ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

# రింతాడలో జిటిడబ్ల్యూహెచ్ పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 20**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ జి.టి.డబ్ల్యూ.హెచ్. పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, సరైన విధంగా చేతులు కడిగే పద్ధతులు, వ్యక్తిగత పరిశుభ్రత చెక్‌లిస్ట్‌ను స్పష్టంగా ప్రదర్శించడం, సబ్బు లేదా హ్యాండ్‌వాష్‌ను అందుబాటులో ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అలాగే వారంతపు పరిశుభ్రత చెక్‌లిస్ట్ నిర్వహణ, గోళ్లు, జుట్టు, పాఠశాల యూనిఫాం శుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లపై విద్యార్థులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న 'ముస్తాబు' కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. పరిశుభ్రత లోపం వల్ల ఒక్క విద్యార్థి కూడా అనారోగ్యం బారిన పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఆనంద్ పాల్‌తో పాటు ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు, టీ. పాపయమ్మ, ఎం. నాగమణి, కె. సరోజినీ, బి. వరలక్ష్మి, లక్ష్మి, రమణమ్మ, స్రవంతి, రాజేశ్వరి, గంగాభవాని, విజయకుమారి, నారాయణమ్మ, వీరమ్మ, సునీత, పద్మా ప్రసన్న, రామలక్ష్మి, సత్యవతి, మాధవి, లోకకుమారి, స్వామీజీ, కమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చల్లంగి అచ్యుత్ నియామకం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 20**:అల్లూరి జిల్లా జీకే వీధి మండలం నుంచి భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న చల్లంగి అచ్యుత్‌కు పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయనను బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకంతో జీకే వీధి మండలంతో పాటు జిల్లా బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీకి విధేయుడిగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడి సేవలందిస్తానని చల్లంగి అచ్యుత్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి అధ్యక్షతన, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ తన సేవలను గుర్తించి ఈ స్థాయి బాధ్యతలు అప్పగించడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా జీకే వీధి మండల బీజేపీ కార్యకర్తల తరఫున రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ కి చల్లంగి అచ్యుత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# చిన్నపిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

రింతాడ పంచాయతీ జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 20**: ఈ నెల 21వ తేదీన నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమంలో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రింతాడ పంచాయతీ జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ తల్లిదండ్రులు, మెడికల్ సిబ్బందిని కోరారు. రింతాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి చిన్నారికి పుట్టినప్పటి నుంచి ఐదేళ్ల వయస్సు వరకు నిర్దేశిత సమయంలో పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆదివారం (21వ తేదీ) ఆరోగ్య కేంద్రాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలు, నివాస ప్రాంతాలకు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు చుక్కల మందు వేయించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలియో రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. పోలియో నివారణకు ఇది ఎంతో కీలకమైన కార్యక్రమమని పేర్కొన్నారు.ం

# ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

- వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, డిసెంబర్ 20**:ఐదు సంవత్సరం లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీ దేశమంతా ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలని అందులో భాగంగా 87వ వార్డులో 19 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారికీ ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు, వర్రే రాంబాబు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

- ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 20**:మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధి ఈర్లవానిపాలెం ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం పాల్గొని ముఖ్య అతిదులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మరియు అభివృద్ధి పథంలో నడపాలన్న మంచి ఆలోచనలో భాగంగా ఈర్లవానిపాలెం స్కూల్లో చెత్తాచెదారాన్ని తరలించి అనంతరం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తాచెదారాన్ని ప్రతిరోజు ఉదయాన్నే వచ్చే చెత్త బండికి అందించాలని మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు, వర్రే రాంబాబు, బొడ్డేటి దేవుళ్ళు, ఆదినారాయణ, జీవీఎంసీ సానిటరీ సిబ్బంది సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెట్టుపల్లిలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 20)** :నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో పంచాయతీరాజ్ ఉద్యోగులు మరియు ఉపాధి హామీ పథకం ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెలలో మూడవ శనివారం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం మరియు వీధులలో ఉన్నటువంటి సిమెంట్ రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం ఇటువంటి కార్యక్రమాలతో పాటు చెత్త నుండి సంపదను తయారు చేయడం, ఆ సంపదను పంచాయతీలకు తోడ్పాటు ఇవ్వడం, ఆ తోడ్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయడం మరింత శుభ పరిణామం అని అన్నారు. మనమందరం ఈరోజు ప్లాస్టిక్ రహిత గ్రామంలో మన గ్రామాన్ని తయారు చేసుకుందామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పశువుల ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ నాగరత్నం, సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎర్రంశెట్టి పాపారావు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ కలిమి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కరణం సంతోష్, మాజీ సర్పంచ్ అగ్రహారపు రమణ, పట్నాల రాజు, పశు వైద్యాధికారిని పద్మ, పంచాయతీ సెక్రటరీ ఫణి, ఉపాధి హామీ పథకం విఆర్పి షేక్ జిలాని, సేనాపతి రమణ పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి సిద్ధంగా పండించాలి.

- .ప్రకృతి సిద్ధంగా పండిన పంటల పై ప్రతి ఒక్క వ్యక్తి అవగాహన కలిగి ఉండాలి.
- గుమ్మలక్ష్మీపురం మండలం ఎంపీడీవో ఐ.వి లక్ష్మి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 20.పెన్ పవర్.** మండలలో గల స్థానిక మండల పరిషత్ కేంద్ర పరిధిలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా ప్రకృతి వ్యవసాయ ద్వారా రైతులు పండించే పంటలు ఎంపీడీఓ ఐ.వి లక్ష్మి,ఆధ్వర్యంలో మార్కెట్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది ఎంపీడీఓ మాట్లాడుతూ. ఆకుకూరలు, దుంప కూరలు కాయగూరలు వంటి రకాలు ఇటువంటి కెమికల్ మందులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించిన పంటలను మనం తినడం వల్ల అనారోగ్యానికి దూరమై ఆరోగ్యాకరంగా ఉంటామని చిరుధాన్యాలతో తయారు చేసినటువంటి స్నాక్స్ బిస్కెట్స్,బియ్యం,కొర్రలు,సామలు,ఉదలు,జొన్నలు,పప్పు దినుసులు,రాగులు,రాగి పిండి బిస్కెట్స్, వంటివి మార్కెటింగ్ స్టాల్స్ ఏర్పాటు చేసి అమ్మక కేంద్రాలను ప్రతి సోమవారం బుధవారం రోజులలో ఈ ప్రకృతి వ్యవసాయ కూరగాయలు స్ట్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిపై ప్రత్యేక డిమాండ్ ఉందని అనరు. పోషకాలతో కూడుకున్న విటమిన్లతో కూడిన మంచి ఆహారాన్ని రైతులు ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఎటువంటి రసాయనాలు ఎరువులు పురుగుమందులు లేని ప్రకృతి సిద్ధంగా పండిన ఆహారం తినడం వలన క్యాన్సర్స్,బీపీ షుగర్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చునరు. అధికారులందరూ కూడా ప్రతి గ్రామంలో రైతులకు ఎటువంటి ఎరువులు పురుగుమందులు పంటలపై వాడుకుంటా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎఫ్ ఎం టి.కమిడి భూషణ్,జీ నిర్మలదేవి,శాంతి,ఐసిఆర్పి సరోజిని,దీప,పద్మ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతం నుండి ఉపముఖ్యమంత్రి సమావేశానికి ఆహ్వానం అందుకున్న కోటేశ్వరరావు పడాల్

**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 20** అల్లూరు జిల్లా అరుగు నియోజకవర్గం హుకుంపేట మండలం నుంచి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మరియు ఏ ఎం సి డైరెక్టర్ బలిజ కోటేశ్వరరావు పడాల్ కు ఈనెల 22న జరగబోతున్న జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరిలో జరగబోతున్న పదవి బాధ్యత సమావేశంలో. అరకు నియోజకవర్గం ఏఎంసీ డైరెక్టర్గా నియమాయతులైన కోటేశ్వరరావు పడాలుకు డిప్యూటీ సీఎం ఆఫీస్ నుండి ప్రత్యేక ఆహ్వానం పంపించబడిందని ఆయన తెలియజేశారు దీన్ని స్వీకరించిన జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు పడాల్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో గిరిజన ప్రాంతం నుండి తనకు ఆహ్వానం అందరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గర తనకు ప్రత్యేక స్థానం ఉందని ఆనందం వ్యక్తం చేశారు



# పోలియో రహిత సమాజమే లక్ష్యం - సీలేరులో వైద్య ఆరోగ్యశాఖ ర్యాలీ

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 20**:పిల్లల ఆరోగ్యం, దృఢత్వం, అంగవైకల్య నివారణకు పోలియో చుక్కలు ఎంతో దోహదపడతాయని సీలేరు వైద్యాధికారి డాక్టర్. అఖిల్ తెలిపారు. శనివారం సీలేరు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలియోపై అపోహలను విడనాడాలని, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి అవగాహన అవసరమని ఆయన సూచించారు. పుట్టిన వెంటనే ఉన్న శిశువుల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. నిండు జీవితానికి రెండు చుక్కల అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా క్లుప్తంగా వివరించారు. పోలియో దినాన్ని దిగ్విజయంగా ప్రారంభించి, శాతం శాతం విజయవంతం చేయాలని స్థానిక వైద్య సిబ్బంది ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యాధికారిణి డాక్టర్ సృజనరాయ్, హెల్త్ సూపర్వైజర్ త్రినాథ్, ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది, ఆశా మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక పోరాటయోధుడు పెంచలయ్యను ఆదుకోవడం మనందరి బాధ్యత.

- ఎస్ ఎఫ్ ఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటి
- సామాజిక పోరాట యోధుడు పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆదుకోందాం.!
- ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ.



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 20.** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సామాజిక అసమానతల, పోరాట యోధుడు, ప్రజానాట్యమండలి కళా కారుడు,సీపీఎం పార్టీ నాయకుడు, కామ్రేడ్, పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆదుకుందాం, అని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు జీవన్ కృష్ణ కార్తీక్ చిన్నారావు ఆధ్వర్యంలో శనివారం వారపు సంతలో విరాళాలు సేకరించారు.

ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాయులు టి క్రిష్ణరావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ విరాళాలు సేకరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం అనేక చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం.చేసుకొంటున్నారన్రు.మద్యం మత్తులో డ్రగ్స్,నల్లమందు,గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలాటుపడి చేజేతులా తమ ఉన్నత భవిష్యత్తుని కోల్పోతున్నారు.అటువంటి రుగ్మతలను సమాజం నుండి నిర్మూలించడం కోసం తన కళల ద్వారా యువతరానికి చైతన్యం చేసే ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచులయ్య అని అన్నారు.నెల్లూరులో నవంబర్ 28నా గంజాయి నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ముగించుకొని వెళుతున్న పెంచులయ్యను, గంజాయి మాఫియా లేడీ డాన్ కామాక్షి అతి దారుణంగా హత్య చేసిందన్నారు. పెంచులయ్యకు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు.

డ్రగ్స్,గంజాయి సమూలంగా అంతం చేయడానికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని ప్రచారం చేసుకొంటుందే, తప్పా చేసింది శూన్యం అన్నారు.

గంజాయి నిర్మూలనకు ప్రాణాలు బలిగొన్న పెంచులయ్య కుటుంబానికి కనీసం ఆదుకోలేదన్నారు.

అది ప్రభుత్వం యొక్క వైఫల్యానికి. నిదర్శనం అన్నారు.

మానవతావాదులు ముందుకు వచ్చి తమకు తోచిన విరాళాలు ఇచ్చి పెంచులయ్య కుటుంబానికి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ ,జీవన్ కృష్ణ, నాయకులు చిన్నారో, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె నందిని,జాన్ పడాల్ టీ.చరన్ ,శదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట లో ఘనంగా నిర్వహించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శ్రద్ధ జయంతి

- విజ్ఞాన భారతి పాఠశాల లో రాష్ట్రీయ స్వయం సేవాక్ సంఘం శత జయంతి



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గల విజ్ఞాన భారతి పాఠశాల లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా సప్తశక్తి సంఘం అని మహిళా మాతృమూర్తుల సమ్మేళనం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారుగా 116 మంది మహిళా మాతృమూర్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా సమాజంలో మహిళల ఒక పాత్ర మరియు వారి గొప్పతనం గురించి శ్రీ శక్తిని అభివృద్ధి చేయడం గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సాగరి సత్యవతి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయురాలులు సంధ్యారాణి,జ్యోతి,లావణ్య, జి.జానకి,పి.సుహాసిని తదితరులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమాన్ని సందర్శించిన మహిళామూర్తులు ఆనందాన్ని వ్యక్తం చేసి ఇలాంటి కార్యక్రమాలు ద్వారా స్త్రీ యొక్క సప్తశక్తులు గురించి తెలియజేస్తూ అవగాహనపరిచిన బి.వీ.కే పాఠశాల యాజమాన్యానికి మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు

## నాగ వంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా:డొకర రమణ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 20:** ఆంధ్రప్రదేశ్ నాగు వంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేసిన విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 30 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఒకరు డొకర (సి ఎం)రమణ. విజయవాడ బీసీ సంక్షేమ భవన్లో బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎరుబోతు రమణారావు సమక్షంలో వివిధ విభాగాలకు చెందిన వారితో కలిసిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## చంద్రనగర్‌లో ఘనంగా స్వచ్ఛ్ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :** జీవీఎంసీ 89వ వార్డు పరిధిలోని చంద్రనగర్‌లో స్వచ్ఛ్ ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు దాడి వెంకట రమేష్ హాజరై కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, స్వచ్ఛమైన వాతావరణంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలంతా చెత్తను చెత్తకుండీల్లోనే వేయాలని, దోమల నివారణకు నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్ కుమార్, వార్డు సానిటేషన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మలేరియా విభాగం సూపర్వైజర్ ప్రసాదు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. అలాగే స్థానిక సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, ఏఎన్ఎంలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిసర ప్రాంతాల శుభ్రత పనుల్లో భాగస్వాములై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మరియు ప్రజల సమిష్టి కృషితో ఈ స్వచ్ఛ్ ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## గోపాలపట్నం హైస్కూల్లో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :** గోపాలపట్నం ప్రభుత్వ హైస్కూల్లో "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "ముస్తాబు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే పరిశుభ్రత, క్రమశిక్షణ అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. "స్వర్ణాంధ్ర" లక్ష్య సాధనలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచే కార్యక్రమాలు, స్వచ్ఛతపై నినాదాలు, అవగాహన సందేశాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పరిశుభ్రతపై అవగాహన పెరిగిందని పాఠశాల సిబ్బంది తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు గిరి విద్యార్థిని శ్యామలాదేవి ఎంపిక




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ డిసెంబర్ 20:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న శ్యామలాదేవి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం అప్పలరాజు పిడిపి పసుపులేటి జ్ఞానేశ్వర్రావు తెలిపారు.గవర్నమెంట్ హై స్కూల్ రింతాడలో చదువుతున్న శ్యామలాదేవి అంతర్–జిల్లా వాలీబాల్ పోటీల్లో పాల్గొని, ప్రతిభతో ఉజ్వల ప్రదర్శన కనబరిచి ఈనెల 16 నుంచి 19 వరకు నెల్లూరు జిల్లాలో జరిగిన పోటీల్లో ప్రదర్శనతో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.పాఠశాల అధికారులు మరియు స్థానికులు శ్యామలాదేవి విజయాన్ని హర్షంగా స్వాగతిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలను సాధించాలనుకుంటున్నామని తెలిపారు.

## సింహగిరిపై భారత యువ క్రికెటర్ సందడి

శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న శ్రీచరణి



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలంలో శనివారం ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భారత యువ క్రికెటర్ శ్రీచరణి సింహగిరిని సందర్శించి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయం భక్తులతో పాటు అభిమానులతో సందడిగా మారింది. శనివారం ఉదయం ఆలయానికి చేరుకున్న శ్రీచరణికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈఓ) కె. తిరుమలేశ్వరరావు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి గర్భాలయంలోకి ప్రవేశించిన శ్రీచరణి శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహాత్మ్యాన్ని, సింహాచల క్షేత్ర విశిష్టతను ఆమెకు వివరించారు. భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న శ్రీచరణి ఆధ్యాత్మికంగా పరవశించినట్లు కనిపించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో శ్రీచరణికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, ప్రసాదాలను అందజేశారు. భారత జట్టులో స్థానం సంపాదించి దేశానికి మరిన్ని విజయాలు అందించాలని, క్రికెట్ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆలయ పండితులు శ్రీచరణిని ఆశీర్వదించారు. యువ క్రికెటర్ సింహాచల క్షేత్రాన్ని దర్శించుకోవడం పట్ల భక్తులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## సింహాచలం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సిబిఐ ఐజీ వీరేష్ ప్రభు



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ (సి.బి.ఐ) హైదరాబాద్ జోన్ హెడ్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) వీరేష్ ప్రభు, శనివారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయంలో భక్తి పారవశ్య వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న ఐజీ వీరేష్ ప్రభుకి విశాఖపట్నం సిబిఐ డీఐజీ మురళీ రంభ, అలాగే ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాధా, సహాయ కార్యనిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్ సంప్రదాయబద్ధంగా ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం తెలిపారు.

ఆలయ సంప్రదాయాలను అనుసరిస్తూ, ముందుగా భక్తుల కోర్కెలు నెరవేర్చే పవిత్ర కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో కొలువై ఉన్న శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్న ఐజీ ఆధ్యాత్మికంగా పరవశించినట్లు కనిపించారు.

దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో వీరేష్ ప్రభుకి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో ఆయనను సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిబిఐ అధికారులు, ఆలయ పర్యవేక్షణాధికారి సునీల్ కుమార్, ఆలయ పీఆర్ఓ నాయుడు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖ హోదాలో ఉన్న అధికారి సింహాచల క్షేత్రాన్ని దర్శించుకోవడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో కొత్తపాలెం విద్యార్థులు ఘన విజయం

- విద్యార్థులను అభినందించిన వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :**
2025 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు టి.లక్ష్మి ప్రసన్న, పి.లావణ్య తమ ప్రతిభను చాటుకుని మొదటి బహుమతి సాధించారు. విద్యార్థినులు సూపర్ అబ్జార్బెంట్ పాలిమర్ అనే వినూత్న సైన్స్ ప్రాజెక్టును ప్రదర్శించి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సంరక్షణ, వ్యవసాయంలో తేమ నిల్వ వంటి అంశాలపై అవగాహన కలిగేలా వివరించారు. ఈ ఘన విజయం ఫలితంగా, వీరు 23, 24 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఇది పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రాజెక్టు విజయానికి పాఠశాల హెచ్.ఎం. రత్నమాల మేడం నాయకత్వం, అలాగే సైన్సు ఉపాధ్యాయులు సునీత, సుశీల, శోభారాణి అందించిన మార్గనిర్దేశం ముఖ్య కారణమని పేర్కొనవచ్చు. ఈ సందర్భంగా కొత్తపాలెం ఉపాధ్యక్షులు, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థినులను ప్రోత్సహించేందుకు రూ.వెయ్యి నగదు బహుమతిని అందజేశారు. ఇటువంటి విజయాలు మరింతమంది విద్యార్థులను విజ్ఞాన రంగంలో ముందుకు తీసుకెళ్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం పాఠశాలకే కాకుండా కొత్తపాలెం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి ప్రదర్శనలో కూడా విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ చూపాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## విజ్ఞాన్ గుంటూరు మహోత్సవ్-26 జోనల్ మీట్‌లో ప్రతిభ చాటిన విజ్ఞాన్ దువ్వాడ విద్యార్థులు

**కూర్మన్నపాలెం పెన్ పవర్, డిసెంబర్ 20**
దువ్వాడ విజ్ఞాన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్%–%26 జోనల్ మీట్ విజయవంతంగా విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్, దువ్వాడ క్యాంపస్‌లో నిర్వహించారు. ఐదు జిల్లాల నుంచి పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ జోనల్ మీట్‌లో కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్ అనే మూడు క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా, యువ క్రీడాకారులు తమ నైపుణ్యం, జట్టు సమన్వయం, క్రీడాస్ఫూర్తిని అద్భుతంగా చాటారు.

కబడ్డీ పోటీల్లో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కాలేజ్ దువ్వాడ, ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, విశాఖ ఇంజినీరింగ్ కాలేజ్ నరవ ద్వితీయ స్థానంలో నిలిచింది.

వాలీబాల్ పోటీల్లో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కాలేజ్ దువ్వాడ, విజేతగా నిలవగా, అవంతి ఇంజినీరింగ్ కాలేజ్ మాకవరపాలెం ద్వితీయ స్థానాన్ని సాధించింది.

బాస్కెట్‌బాల్ పోటీల్లో రఘు ఇంజినీరింగ్ కాలేజ్, విజయనగరం ప్రథమ స్థానాన్ని, విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్లు స్మితి నవ్య గుంటూరు, మోహన్ కృష్ణ గుంటూరు, డాక్టర్ జే. ప్రశాంత్ దువ్వాడ, డాక్టర్ పి.ఎస్.వి. రమణ దువ్వాడ, మిస్టర్ సీహెచ్. రాంబాబు గుంటూరు, మిస్ జె. దుర్గా గుంటూరు, మిస్టర్ జి. వంశీ కృష్ణ గుంటూరు, సమన్వయంతో సజావుగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జే. సుధాకర్ మరియు రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ వేడుకకు డీన్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు హాజరై కార్యక్రమ విజయానికి తమ వంతు సహకారం అందించారు.



## సింహాచలం దేవస్థానంలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

* పరిశుభ్రతపై ఉద్యోగుల ప్రతిజ్ఞ



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో విస్తృత స్థాయిలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎన్.సుజాత ప్రత్యక్ష పర్యవేక్షణలో శుభ్రత కార్యక్రమాలు శ్రద్ధగా అమలు చేశారు. డిప్యూటీ ఈ.ఓ సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు తదితర అధికారులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది, ఇతర విభాగాల ఉద్యోగులతో కలిసి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో విస్తృత శుభ్రత చర్యలు చేపట్టారు.

ముఖ్యంగా రాజగోపురం ఎదుటి ప్రాంగణం,

సింహగిరి పరిసర ప్రాంతాలు, యాత్రికులు అధికంగా సంచరించే ప్రాంతాలు అన్నింటినీ పూర్తిగా శుభ్రపరిచి, దేవస్థాన పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చారు. శుభ్రత కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, ఆలయ ప్రాంగణంలో పాల్గొన్న ఉద్యోగులందరితో "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" చేయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కింది అంశాలను కచ్చితంగా పాటిస్తామని సంకల్పం తీసుకున్నారు. ప్రతిరోజూ పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించడం, పరిశుభ్రత కార్యక్రమాల్లో శ్రమదానం చేయడం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై భక్తుల్లో అవగాహన కల్పించడం, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో చురుకుగా పాల్గొనడం, ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సింహాచలం దేవస్థానాన్ని 'స్వచ్ఛ సింహాచలం'గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం. భక్తులందరూ కూడా ఆలయ పరిశుభ్రతను కాపాడే బాధ్యతలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం ఏ.ఈ.ఓ పంతం శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారులు పి.ఆర్.ఓ నాయుడు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సింహగిరిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి.విశ్వనాథన్ పర్యటన

* శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారికి ప్రత్యేక పూజలు



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 20 :** భారత సుప్రీంకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి జస్టిస్ కె.వి.విశ్వనాథన్ శనివారం సింహగిరిపై కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర అతిథి హోదాలో ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు ప్రోటోకాల్ ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావులు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా భక్తుల కోరికలు నెరవేర్చే పవిత్ర కప్పస్తంభాన్ని జస్టిస్ విశ్వనాథన్ ఆలింగనం చేసుకున్నారు.

అనంతరం అంతరాలయంలో కొలువై ఉన్న శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి మహిమ, ఆలయ ప్రాశస్త్యాన్ని న్యాయమూర్తికి వివరించారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో వేద ఆశీర్వచనం అందజేశారు. తదనంతరం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, జ్ఞాపికగా స్వామివారి దివ్య పటంతో పాటు ప్రసాదాలను అందజేశారు. న్యాయమూర్తి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను గోపాలపట్నం పోలీస్ సిఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖమయ దర్శనం కల్పించేందుకు ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో నాయుడు, సీనియర్ సహాయకులు సూర్యనారాయణ తదితర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన సూర్యచంద్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 20) :**అనకాపల్లిజిల్లా పర్యటనలో భాగంగా కశింకోట మండలం బంగారయ్యపేటలో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తాళ్లపాలెం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సూర్యచంద్రతో పాటు స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక-శారీరక ప్రశాంతత

### ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించిన బ్రహ్మకుమారీస్

**విశాఖపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 20 :** ధ్యానం మానసిక ప్రశాంతతను పెంపొందించడమే కాకుండా జ్ఞానశక్తిని కూడా అభివృద్ధి చేస్తుందని, ఆంధ్ర యూనివర్సిటీ యోగ డైరెక్టర్ డా.భాను కుమార్ పేర్కొన్నారు. శనివారం డాబాగార్డెన్స్‌లోని వి.జె.ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.భాను కుమార్ మాట్లాడుతూ, ధ్యానం ద్వారా ఆత్మపరిశీలన కలిగి అంతర్గత ప్రశాంతతను సాధించవచ్చన్నారు. శారీరక ఆరోగ్య పరంగా ధ్యానం రక్తపోటును నియంత్రించడంతో పాటు నాణ్యమైన నిద్రకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హార్మోన్ల క్రియాశీలతను సమతుల్యం చేసి భావోద్వేగాల ఊగిసలాటను తగ్గించి శాంతి, విశ్రాంతిని చేకూరుస్తుందని వివరించారు.

ప్రముఖ సైకాలజిస్ట్, యోగ శిక్షకులు బీకే వెంకటరావు మాట్లాడుతూ, ధ్యానం వల్ల అనేక లాభాలు చేకూరుతాయని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ప్రతినిధి రామేశ్వరి మాట్లాడుతూ, రాజయోగ ధ్యానం ద్వారా ప్రతి ఒక్కరూ మానసికంగా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ధ్యానం ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గం చూపుతుందని, సర్వ మానవాళి మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం



కార్యదర్శి, డాక్‌యార్డ్ సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, యోగ శిక్షకులు సన్యాసిరావు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు సోమేశ్వరి, అపరంజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ రూపొందించిన 2026 నూతన వార్షిక క్యాలెండర్ను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ధ్యానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా సాగింది.

## విశాఖ జోన్ 8లో శానిటేషన్ సిబ్బందిపై దాడి



### పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో

శానిటేషన్ సిబ్బంది భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందిపై దాడి జరగడం నగర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో శానిటేషన్ సెక్రటరీ చిరంజీవి, చెత్త సేకరణ విధుల్లో ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి మునస నాగరాజు గాయపడినట్లు సమాచారం. దాడికి పాల్పడ్డ వ్యక్తిగా అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న బలిజి మల్లీశ్వరి కుమారుడు మౌళిని గుర్తించినట్లు బాధితులు తెలిపారు. గాయపడిన సిబ్బందిని ముందుగా కేజిహెచ్‌కు తరలించి, ఎంఎల్సీ నమోదు చేయించిన అనంతరం గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఉదయం 9 గంటలకే ఫిర్యాదు ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో శానిటేషన్ కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ ఘటన కేవలం వ్యక్తిగత ఘర్షణగా కాకుండా, ప్రజా సేవలో ఉన్న కార్మికుల భద్రతకు సంబంధించిన కీలక సమస్యగా మారింది. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై దాడులు పెరుగుతున్నా, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల దాడులకు పాల్పడేవారికి భయం లేకుండా పోతుందన్న విమర్శలు వస్తున్నాయి. పబ్లిక్ హెల్త్, శానిటేషన్ వంటి కీలక విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు రోజూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విధులు నిర్వహిస్తుంటే, వారికి కనీస భద్రత కల్పించడంలో వ్యవస్థ విఫలమవుతోందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాల్సిన పోలీస్ వ్యవస్థ ఆలస్యం చేయడం ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో శానిటేషన్ సిబ్బందికి రక్షణ కల్పించేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మురళీనగర్‌లో వృద్ధుడు అదృశ్యం

### ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆవేదన

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :** నగరంలోని ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మురళీనగర్‌లో ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. మురళీనగర్ వుడా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న సుమారు 80 సంవత్సరాల వయసు గల వృద్ధుడు శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో షేవింగ్ చేయించుకోవడానికి సమీపంలోని సలూన్‌కు వెళ్లిన వృద్ధుడు అప్పటి నుంచి కనిపించడం లేదు. సాధారణంగా తక్కువ సమయంలోనే ఇంటికి తిరిగి వచ్చే ఆయన గంటలు గడిచినా రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. వృద్ధుడి వయస్సు దృష్ట్యా ఆయన ఆరోగ్య పరిస్థితి పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఆయనను చూసినట్లయితే లేదా ఆచూకీకి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే మానవతా దృక్పథంతో వెంటనే సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా కింద ఇచ్చిన ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8247440876, 9966651778, 9963855561, 9392949797



వృద్ధుడి ఆచూకీ లభించేందుకు స్థానికులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభం.




**విశాఖ ఫన్ పవర్ డిసెంబర్ 20.**దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. శనివారం సంస్థ ప్రతినిధులు నగరంలోని డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (ఎన్ఐఎఫ్టి) అనేది భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఐఐటిలు, ఐఐఎంల వంటి ప్రతిష్టాత్మక స్థాయి సంస్థ అని అన్నారు. ఇది డిజైన్, మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ గా ఉద్భవించిం దన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఫ్యాషన్ రంగంలో యువకులు, విద్యార్థులు మంచి నాయకత్వ స్థానాలను చేపట్టడానికి నిపుణులను తాము అభివృద్ధి చేస్తామన్నారు. తమ సంస్థకు దేశ వ్యాప్తంగా 19 నెట్వర్క్ కేంద్రాలు ఉన్నాయన్నారు. తాము అద్భుతమైన ప్లేస్మెంట్ అవకాశాలతో గ్రాడ్యుయేషన్ స్థాయి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి, డాక్టోరల్ స్థాయి ప్రోగ్రాముల్లో వివిధ కోర్సులను అందిస్తున్నా మన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి అడ్మిషన్ పొందేందుకు రిజిస్ట్రేషన్లు డిసెంబర్ 8వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు జరుగుతా యన్నారు. 5 వేల రూపాయల లేట్ ఫీజుతో జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అప్లై చేయొచ్చన్నారు. ఆ తరువాత వ్రాత పరీక్ష ఫిబ్రవరి 8వ తేదీన ఉంటుం దన్నారు. ఆన్లైన్లో అప్లై చేసుకోవాలనే విద్యార్థులు వెబ్సైట్ను లేదా వెబ్సైట్ను ఫాలో కావాలన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరం

* పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్




**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 20 :** స్థానిక పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అలవార్దాస్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించిన అన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి.సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై, క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్న ఇన్స్పెక్టర్, విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు మరియు క్రీడలలో రాణించాలని ప్రోత్సహించారు. అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఇన్స్పెక్టర్ స్పష్టమైన, స్నేహపూర్వకమైన సమాధానాలు ఇస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

పోలీస్ శాఖలో చేరేందుకు అవసరమైన అర్హతలు, కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని వివరించారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రేరణనిచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు వారి సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడతాయని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. పోలీస్ శాఖ విద్యార్థుల సంక్షేమం, సమాజాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పొగాకు, గంజాయి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 20:**జాతీయ పొగాకు నిర్మూలన కార్యక్రమం భాగంగా మండలంలోని ఎర్రగెడ్డ, ఎర్రచెరువుల గ్రామాల్లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక కార్యకర్త శాంతకుమారి ప్రతీ ఒక్కరు పొగాకు, గంజాయి లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలకు పొగాకు, గంజాయి వల్ల ప్రాణాలకు ప్రమాదం కలిగే ప్రమాదాన్ని వివరించారు. అవగాహన కార్యక్రమంలో స్థానికులు, యువత, మహిళలు పాల్గొని ఆరోగ్య రక్షణ, సురక్షిత జీవన విధానం వంటి అంశాలపై అవగాహన పొందారు. శాంతకుమారి ప్రజలను పొగాకు, గంజాయి బానిసై ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పోలియో నిర్మూలనకు విశాఖలో అవగాహన ర్యాలీ

- 21 నుంచి 23 వరకు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం
- 2.09 లక్షల మంది చిన్నారులకు టీకా లక్ష్యం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**పోలియో నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి విశాఖ జిల్లా సిద్ధమైంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. జగదీశ్వర రావు ఆధ్వర్యంలో శనివారం విశాఖ నగరంలో ని పి.ఎం. పాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. జగదీశ్వర రావు మాట్లాడుతూ, డిసెంబర్ 21 నుంచి 23 వరకు జిల్లావ్యాప్తంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలి పారు. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సారి రెండు చుక్కలు పోలియోకు శాశ్వత ముగింపు అనే నినాదాలతో ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,09,652 మంది 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలి యో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్ణయించిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా అమ లు చేసేందుకు 1062 పోలియో బూత్‌లు, 50 ట్రాన్సిట్ బూత్‌లు, 94 మొబైల్ బృందాలు, అ లాగే ఇంటింటి సందర్శన కోసం 2124 బృందా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఒక్క చి న్నారి కూడా టీకా నుంచి తప్పిపోకుండా ప్రత్యే క చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

ఈ అవగాహన ర్యాలీలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. బి. లూసీ కార్డీలియా, మహిళల ఆరోగ్య అధికారి డా. ఎన్.వి. సమత, డీపీఓ శశిభూషణ్ రావు, వైద్యాధికారులు డా. ప్రశాం తి, డా. సుసన్నా, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఇతర ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను సమీప పోలియో బూత్‌లకు తీసుకువెళ్లి టీకా వేయిం చి, పోలియో రహిత విశాఖపట్నం సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజ్ఞప్తి చేశారు.




# పేదల వైద్యానికి ఎం.పీ.భరత్ చేయూత

- పది మందికి సీ.ఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ ప్రజల ఆరోగ్య భద్రతే తమ ప్రథమ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆయన గురువారం తన కార్యాల యంలో విశాఖపట్నం పార్లమెంట్ పరిధికి చెందిన పది మంది లబ్ధిదారులకు ముఖ్యమం త్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.వివిధ తీవ్రమైన ఆరోగ్య సమస్య లతో బాధపడుతూ, వైద్య ఖర్చులు భరించలేని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించనుందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అవసరమైన చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా పది మంది లబ్ధిదారులకు క్రింది విధంగా సహాయని ధి అందజేయబడింది: గొంప రాముకు రూ.2,08 ,750, కోన తాతారావుకు రూ.25,000, అదారి వరలక్ష్మికి రూ.66,900, గుడివాడ ప్రియాంకకు రూ.25,000, తాడిపూడి రాముకు రూ.40,541, ఓలేటి ఉషారాణికి రూ.2,30,983, దంతులూరి వెంకట రమణ బాబుకు రూ.87,985, రిమ్మల పూడి సుబ్బారావుకు రూ.1,00,723, కరుబుక్త బంగారు నాయుడుకు రూ.88,334, గుట్టపు వెంకట నాయుడుకు రూ.1,76,868 మంజూర య్యాయి.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడు గా నిలవడం తన బాధ్యతగా భావిస్తు న్నానని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా అనారో గ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండేలా అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రతే తన రాజకీయ జీవితంలోని ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన మరోసారి నొక్కి చెప్పారు.

# పద్మనాభం మండలంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

- మండల ప్రత్యేక అధికారి జ్ఞాన వేణి




**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**పద్మనాభం మండలంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో భాగంగ "పర్యావరణ ఆధారిత అవకాశాల భావన " అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పరిసరాలు మరియు నివాసాల నుంచి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా మార్చుకొని స్వయం ఉపాధి, వాణిజ్య అవకాశా లు సృష్టించుకోవడం పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం, మానవహారం, ర్యాలీ వంటి కార్య క్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. పర్యావ రణ పరిరక్షణతో పాటు స్వచ్ఛత, ఆర్థిక అభివృ ద్ధి సాధ్యమని వక్తలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి జ్ఞాన వేణి, మండల అధ్యక్షులు కె. రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యస్. గిరిబాబు, మండల అభివృద్ధి అధికారి వి. నాగేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే మండలం లోని అందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు అన్ని శాఖ ల అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీ పరిసరాల పరిశుభ్రత బలమైన పునాది.




ఎంపీడీవో సీతామహాలక్ష్మి

**చింతపల్లిపెన్ పవర్ డిసెంబర్ 20 :** నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చింతపల్లి ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి స్పష్టం చేశారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి పనసల వీర వెంకట వరప్రసాద్‌తో కలిసి ఆమె భారీ స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ఆరోగ్యకరమైన జీవితం–శుభ్రమైన పరిసరాలు, తడి–పొడి చెత్త వేరు చేస్తే ఎరువుగా మారుతుంది, నీటిని శుభ్రంగా ఉంచితే ఆరోగ్యం కాపాడుతుంది, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి, బయోగ్యాస్‌ను వినియోగించాలి వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రకృతితో అనుసంధానమై జీవించడమే ఆరోగ్యకరమైన జీవనానికి మార్గమని అన్నారు. రోజువారీ అవసరాల కోసం ద్విచక్ర వాహనాలపై ఆధారపడకుండా సైకిల్ ప్రయాణాన్ని అలవాటు చేసుకుంటే ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ముఖ్యంగా హెూటల్ యజమానులు పేపర్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించి అరటి ఆకులు, అడవిలో లభించే అడ్డాకులు వినియోగిస్తే ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో చిన్న నీటి బాటిళ్ల వినియోగాన్ని నిరుత్సాహపరచి ఐదు లీటర్ల నీటి బాటిళ్లను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాడిన నీటి బాటిళ్లను ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల కాలుష్యం పెరిగి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత బాధ్యతను వ్యక్తిగతంగా తీసుకుని గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా మార్చేందుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని గత సుమారు 12 నెలలుగా నిరంతరంగా నిర్వహిస్తున్నామని, దీని ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జేఈ బాలకిషోర్, బీజేపీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, టీడీపీ చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్ల బేతాళుడు, కూటమి నాయకులు ఏనుగుల సత్యనారాయణ, దేపూరు సోమలింగం, సచివాలయ సిబ్బంది డి.హరిప్రసాద్, డి.రేణుక, ఎస్.పావని, మండల పరిషత్ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

- అరిలోవ 11వ వార్డు పరిధిలో వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడును: వార్డు టిడిపి నాయకులు కాకి గంగరాజు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 20:** తూర్పు నియోజకవర్గం 11వ వార్డు టిడిపి నాయకులు క్యాటరింగ్ నిర్వాహకులు కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు)ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వార్డు లో ఎంపిక చేసిన ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.నేడు తోట గరువు అన్నానగర్ మూడు గుడుల ప్రాంతంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరం సమీప ప్రాంత ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొనున్నారు.

# జగన్ 53వ జన్మదినం సందర్భంగా అంబేద్కర్ రైట్స్ ఫోరమ్ కరపత్రాల ఆవిష్కరణ



రాష్ట్రంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను

**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 20 :** అంబేద్కర్ మార్గంలో నడుద్దాం రాజ్యాంగ హ క్కులకే నిలుద్దాం" అనే నినాదంతో అంబేద్కర్ రైట్స్ ఫోరమ్, ఆంధ్రప్రదేశ్ రూపొందించిన కర పత్రాలను విజయనగరం జిల్లా అధ్యక్షులు, జ డ్పీ చైర్మన్, వేముల నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ఆవి ష్కరించారు. రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీ య అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినాన్ని పురస్క రించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విజయనగరం ధర్మపురిలోని చిన్న శ్రీను క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్. కోట మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివా సరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, రా ష్ట్రంలో ప్రస్తుతం తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమి ప్రభుత్వం "రెడ్ బుక్ పాలన అమలు చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యతగా, ప్రాథమిక హక్కులలో భాగంగా ఉండాల్సి ఉంటే, జీఓ నెం బర్ 590 ద్వారా మెడికల్ కాలేజీలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా పేద వర్గాలకు వైద్య విద్య, వైద్య సేవలను దూరం చేస్తున్నార ని ఆరోపించారు.2019 – 2024 మధ్యకాలంలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత వైయస్ జగన్మో హన్ రెడ్డి కే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే విజయవాడలో 404 కోట్ల వ్యయంతో నిర్మించిన 127 అడుగుల అంబేద్కర్ విగ్రహం, 19 ఎకరా ల్లో ఏర్పాటు చేసిన స్మృతి వనం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ అధ్య క్షులు జగ్గు బాబు, అంబేద్కర్ రైట్స్ ఫోరమ్ రా ష్ట్ర అధ్యక్షులు భాను మూర్తి, కార్పొరేటర్ బోనే ల ధనలక్ష్మి, బుధరాయవలస మధు, ధారన వేంకటేష్, సోము లక్ష్మణరావు, పొట్నూరు చం ద్రశేఖర్, గాలి భాస్కర్ రావు, నిమ్మకాయల సు గుణాకర్, వేముల వంశీ, పొట్నూరు కేశవ, దు క్క కృష్ణవేణి, ఆదాడ శ్రీను, డోల కోటేశ్వరరావు, గొర్ల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి మలేరియా వచ్చింది.




**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 20.పెన్ పవర్.** మండలలో నెల్లికిక్కువ పంచాయితీ వాడపుట్టి గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా– జిల్లా వైద్యాధికారి శాఖ ఆదేశాలమేరకు జాతీయ కీటక జనత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా.మా ఊరికి మలేరియా వచ్చింది.అనే కార్యక్రమం.శనివారం నాడు దుడ్డుకల్ పిహెచ్సి వైద్యాధికారి పీ.వీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.గ్రామ చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి కుంటలు లేకుండా చూసుకోవాలి తప్పనిసరిగా దోమతెరలు వాడాలని ఆయన అన్నారు ప్రజలకు దోమతెర కట్టే విధానాన్ని చేసి చూపించారు.ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా తక్షణమే దగ్గరలో ఉన్న దుడ్డుకలు పీహెచ్ కు తీసుకురావాలని గ్రామస్తులకు ఆయన వివరించారు.అనంతరం డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమలో పాల్గొనరు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామం చుట్టుప్రక్కల ఇటువంటి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు చెత్త వెయ్యరాదని మన గ్రామం బాగుంటేనే మనందరం బాగుంటామని మన ఒంటిని ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుతామో మన గ్రామాని కూడా అంతే శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమానికి పంచాయితీ సెక్రెటరీలు.సచ్చివలయం సిబ్బంది వైద్య సిబ్బంది పంచాయతీ సర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పి.చాకరాపల్లిలో ఆధునిక రైస్ మిల్ ప్రారంభం

గ్రామీణ రైతులకు మేలు చేసే పరిశ్రమలు అవసరం జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 20 :**పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం పి.చాకరాపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి సీతారామ మోడరన్ రైస్ ఇండస్ట్రీ ని శనివారం ఘనంగా ప్రారంభిం చారు. గ్రామ సర్పంచ్ కురిటి మోహన్ రావు ఆ ధ్వర్యంలో నిర్మించిన ఈ ఆధునిక రైస్ మిల్లును విజయనగరం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మరియు భీమిలి నియోజ కవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అతిథులుగా పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మరియు మాజీ తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామి డి శ్రీకాంత్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పరిశ్ర మను ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను మాట్లాడుతూ, గ్రామీణ ప్రాం తాల్లో ఆధునిక రైస్ ఇండస్ట్రీలు ఏర్పాటవ డం వల్ల స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుం దని అన్నారు. పంట ప్రాసెసింగ్, మిల్లింగ్ ప్రక్రియ లు సులభతరం కావడంతో పాటు రైతులకు తగిన గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ తరహా పరిశ్ర మలను గ్రామాల్లో ఏర్పాటు చేసినందుకు సర్పం చ్ కురిటి మోహన్ రావుని ఆయన అభినందిం చారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పం చులు, ఎంపీటీసీలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లిలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ర్యాలీ.

**చింతపల్లి,పెన్ పవర్ డిసెంబర్ 21 :**చింతపల్లిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన ర్యాలీ, విద్యుత్‌ను ఆదా చేయడమే భావితరాలకు భద్రమైన భవిష్యత్తుకు పునాది అని విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ కోట్ల సన్నీ రాంబాబు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. శంకరరావు, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ వనుము ప్రభాకర్‌లతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ సాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యుత్ సిబ్బంది, ఉద్యోగులు, ప్రజలు విద్యుత్ పొదుపు నినాదాలతో పట్టణాన్ని మారుమోగించారు. ఈ సందర్భంగా సన్నీ రాంబాబు మాట్లాడుతూ ఒక యూనిట్ విద్యుత్‌ను ఆదా చేస్తే, రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లేనని వివరించారు. విద్యుత్ పొదుపు కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా మారాలని సూచించారు. ఈరోజు ఆదా చేద్దాం%ౌ%రేపటికి వెలుగునిద్దాం అనే నినాదంతో ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహన కార్యక్రమంలో విద్యుత్ ఆఫ్ చేయండి%–%భవిష్యత్ ఆన్ చేయండి, విద్యుత్ వృధా వద్దు%–%ఆదా ముద్దు వంటి నినాదాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇంటింటా కరెంటు పొదుపు అలవాటు చేసుకుంటే, ఊరూరా వెలుగు వెల్లివిరుస్తుందని వక్తలు పేర్కొన్నారు. నేటి చిన్న సత్సంకల్పమే రేపటి వెలుగుల సాకారానికి బాట వేస్తుందని స్పష్టం చేశారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడం ద్వారా పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల వినియోగం తగ్గి, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయడం, ఎల్ఈడీ బల్బుల వినియోగం, సౌరశక్తి వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలపై ప్రజలు దృష్టి పెట్టాలని సూచించారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు, యువత, మహిళలు, గృహిణులు ఈ ఉద్యమంలో చురుకుగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. విద్యుత్ ఆదా ఒక అలవాటుగా మారినప్పుడే రాష్ట్రం




శక్తి పరంగా స్వావలంబన సాధిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి పరిధి లైన్ ఇన్‌స్పెక్టర్లు మొట్టడం గంగరాజు, సిరిబల సత్యానంద ప్రసాద్, లైన్‌మెన్‌లు సుర్ల సత్యనారాయణ మూర్తి, తగ్గి ప్రసాద్, పూజారి నారాయణమూర్తి, కుసంగి సత్యనారాయణతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 48వ వార్డు ప్రజలకు పది రోజులు ముందుగా నూతన సంవత్సర వెలుగులు తెచ్చిన గంకల



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 20**

జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు పలుమార్లు వినతులు చేశారు.గంకల కవిత అప్పారావు యాదవ్ పిర్యాదుపై అధికారులు స్పందించి గతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేసి హై మాస్ట్ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన వీధి దీపాల హామీ మేరకు శనివారం వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు రింగ్ పోల్స్ కు హైమోస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు.పగలు, రాత్రి తేడా లేకుండా ఉదయం నుంచి కార్మికులతో కలిసి మధ్యాహ్నం భోజనం విరామం లేకుండా కార్మికులతో రాత్రి వరకు ఉండి వార్డులో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు నూతన సంవత్సర వెలుగులను ముందుగానే అందించారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48 వ వార్డు అంతా కొండ ప్రాంతం కావడంతో చీకటి ప్రదేశం నెలకొంటుందని,ఈ చీకటి ప్రదేశంలో ఆకతాయిల ఆగడాలు పెరుగుతున్నాయని, నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని పలుమార్లు కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు వార్డులో నూతన రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని వినతి అందజేయడం జరిగిందని, ఇదే విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించడం జరిగిందన్నారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుని వార్డులో రింగ్ పోల్స్ అవశ్యకత ఉందని ప్రజల ద్వారా తెలుసుకొని గత నాలుగు ఏళ్లగా పోరాటం చేశామని ఈ పోరాటానికి ఫలితం దక్కిందన్నారు.పలు మార్లు అందించిన వినతులపై జీవీఎంసీ కమిషనర్,మేయర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి వార్డులో ఏడు రింగ్ పోల్స్ కేటాయించడం జరిగిందని, వాటికి ఈరోజు నూతన హైమాస్టు వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.వాటిని జవహర్ లాల్ నెహ్రూ నగర్, ఇందిరా నగర్ –2,ఇందిరా నగర్ –4,ఇందిరా నగర్ –5,జై భారత్ నగర్, పల్నాటి కాలనీ, బాపూజీ నగర్ లో ఒక్కొక్క పోల్ చొప్పున ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందని,వీటి ద్వారా వార్డు అంతట విద్యుత్ దీపాల వెలుగులను కురిపిస్తున్నామన్నారు. వార్డులో మరిన్ని వీధి దీపాలు,సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని గంకల హామీ ఇచ్చారు.48వ వార్డులో రింగ్ పోల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరిగిందని గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.నూతన రింగ్ పోల్స్, హై మాస్ట్ వీధి దీపాలు ఏర్పాటు పట్ల గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి ఫలించిందని, వార్డులో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషితో నూతన వెలుగులు వెలగడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు యాదవ్ సూచించారు.

# బాల్యవివాహాలు, టీనేజీ గర్భధారణ నిర్మూలన అందరి బాధ్యత

◆ ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్




**రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**

ఏజెన్సీ ప్రాంతంలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలను పూర్తిగా నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ అన్నారు.శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో బాల్యవివాహాలు, టీనేజీ గర్భధారణలను నివారించేందుకు నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలల్లోనూ ఈ అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు పూర్తైన తరువాత మాత్రమే వివాహాలు జరగాలనే విషయాన్ని పంచాయతీ స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే సీడీపీఓలు, పోలీస్ స్టేషన్లు, అంగన్వాడీ టీచర్లకు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాల్యవివాహాలు చేయడం, వాటిలో పాల్గొనడం చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓలు కె. ఉమా, ఎల్. శాంతికుమారి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పెద్దాపురం డీఎస్పీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 20:** వార్షిక తనిఖీల్లో భాగంగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ ను శనివారం పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి జగ్గంపేట పోలీసుస్టేషన్ ప్రాంగణం, లాక్అప్స్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా గ్రామాలను సందర్శిస్తూ శాంతి భద్రతలపై, సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల పెండెన్సీ తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. ప్రాపర్టీ కేసుల్లో రికవరీ సాధించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సుచించారు.

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వారి ఉత్తర్వులు పాటించి, జగ్గంపేట పిఎస్ పరిధిని, నేర రహిత ప్రాంతంగా చేయాలని డిఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి

◆ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 20 :**

పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి తెలిపారు.శనివారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు, వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యలు, వ్యక్తిగత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముంపు బాధితుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వారి అర్హతలను బట్టి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే గ్రామస్థాయి సమస్యలు, వ్యక్తిగత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, సిడిపిఓలు కె. ఉమా, ఎల్. శాంతికుమారి, గురుకులం సెల్ నాగేంద్ర, మడకం వరప్రసాద్ దొర, డి. రామారావు, బాబి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి



◆ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ డిసెంబర్ 20:** ఏజెన్సీ ప్రాంతంలోని ఐదు సంవత్సరాల లోపు బాలబాలికలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ బొజ్జిరెడ్డి తెలిపారు.

శనివారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో పోలియో చుక్కల ర్యాలీని ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ముఖ్య అతిథులుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 21వ తారీకు ఆదివారం ఉదయం నుండి ప్రతి గ్రామంలో, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, బస్టాండ్ల వంటి జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆయన తల్లిదండ్రులను కూడా పిల్లలను బూత్లకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలన్నారు.

రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు, ఏజెన్సీ ఏడు మండలాల్లో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 18,164 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 1,525 వైల్స్ మరియు 32,560 పోలియో చుక్కల డోసులు సిద్ధం చేసినట్లు. బాలబాలికలకు చుక్కలు వేయడానికి 591 బూతులు, 75 రూట్లు, 28 మొబైల్ టీమ్స్, 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.పోలియో చుక్కల కార్యక్రమంలో ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, అడిషనల్ డి.ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సరిత, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, వైద్యాధికారులు శ్వేత, వినోద్, సిడిపిఓలు కె. ఉమా, ఎల్. శాంతికుమారి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలి

ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి



**గంగవరం/ రంపచోడవరం,పెన్ పవర్, డిసెంబర్20:**విద్యార్థుల యొక్క ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు.

రంపచోడవరం మండలంలోని ఇర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు సేవా రాజేశ్వరి అధ్యక్షతన ముస్తాబు అనే కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రాముఖ్యంగా వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అప్పుడు మానసికంగా, ఆధ్యాత్మికంగా, సాంఘీకంగాదృడంగా ఉండటానికి వీలుంటుందన్నారు. దానికి గాను ప్రతీరోజు వ్యాయామం చేయాలని సూచించారు. ఎక్కువగా అనారోగ్యలకు కారణం శుభ్రత లేకపోవటమన్నారు. దానిని బట్టి ముందుగా ప్రతీ విద్యార్థి మంచి వాతావరణంలో ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రత ఎంత ముఖ్యమో, వ్యక్తిగత, మానసిక శుభ్రత కూడా అంతే ముఖ్యమన్నారు. దానికి గాను చేతులు శుభ్రం చేసుకోవటం ఎలాగో ఆమె స్వయంగా చూపించి విద్యార్థులకు నేర్పించారు. మనము ఎలా ఉన్నాము అనేది లిఅద్దం లో మన ముఖాన్ని చూసుకున్నట్లే మన మనసు కూడా మంచిగా ఉండేలా నిత్యం సరిచేసు కోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. అలాగే పాఠశాల లోని వంటసాలను, పరిసరాలను పరిశీలించారు. ఎప్పుడు చాలా పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ ముస్తాబు అనే కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతీ పాఠశాలలో, వసతి గృహల్లో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేకశ్రద్ధ పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. చదువులో వెనుక బడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్నదొర, సీనియర్ నాయకులు చవలం బాపిరాజు, సీతపల్లి దేవస్థానం బాపనమ్మ తల్లి గుడి చైర్మన్ బాపన్నదొర, సభ్యులు సిద్దా వెంకన్నదొర, కారం సింహాచలం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసు నాగన్న దొర, గణపతి, గ్రామ కమిటి అధ్యక్షులు మేరా సాహెబ్, జి సి డి ఓ దూడ శాంతిమతి, పిఎంఆర్సి ఏటీవో. చిన్నిబాబు, పి ఎం ఆర్ సి సి ఎం ఓ బి మంగిరెడ్డి, ఎ టి డబ్ల్యూ ఓ జల్లి సంభుడు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌పై డీసీపీ ఆకస్మిక తనిఖీ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 20 :** విశాఖ, గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్, జోన్2 ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో కొనసాగుతున్న పరిపాలనా, చట్టపరమైన విధులను ఆమె సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో కేసుల నమోదు విధానం, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తీరును సవివరంగా పరిశీలించిన డీసీపీ, స్టేషన్ హౌస్ రైటర్ పనితీరుపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను అంచనా వేసి, వాటిని మరింత మెరుగుపరచాల్సిన అంశాలపై సూచనలు చేశారు.

ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు ఇతర బాధిత వర్గాలకు పోలీస్ స్టేషన్ ద్వారా అందిస్తున్న సేవలపై డీసీపీ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. బాధితులు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి భద్రతాభావం, న్యాయం లభించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని ఆమె స్పష్టంగా సూచించారు. స్టేషన్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు మరియు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఏసిపి పృద్వితేజ, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. డీసీపీ తనిఖీ పోలీస్ సిబ్బందిలో బాధ్యతాభావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# విద్యకు కార్పొరేట్ తోడ్పాటు

- కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో
- ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా కార్యక్రమం



**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 20 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 58వ వార్డులో గుల్లలపాలెం కమ్యూనిటీ హాల్‌లో వి ద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. కోరమాండల్ ఇంటర్నే షనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవ ర్గం ఎమ్మెల్యే పెతఖంశెట్టి గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు నోటుబుక్స్ అందజేశారు.కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో 58వ వార్డు పరిధిలోని గ్రామాల్లో ఉన్న విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి పది నోటు బుక్స్ చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించా రు. ఇందుకోసం మొత్తం సుమారు 32,400 నోటుబుక్స్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేశా రు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విద్యా సహకారం అందించడమే లక్ష్యంగా ముందుకు వచ్చిన కోరమాండల్ యాజమాన్యాన్ని ఎమ్మె ల్యే గణబాబు అభినందించారు.అదేవిధంగా, 58వ వార్డులో కోరమాండల్ కంపెనీ కార్యకలా పాలు ఉన్న ప్రతి గ్రామానికి ముప్పై కుర్చీలు చొప్పున అందించేందుకు కంపెనీ నిర్ణయం తీసుకుంది. ఈ కుర్చీలను కూడా ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా గ్రామాల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబా బు మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి మూలమని, విద్యార్థుల అవసరాలను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా ముందుకు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కోరమాండల్ కంపెనీ యూని ట్ హెడ్ సీహెచ్. శ్రీనివాస్ రావు, హెచ్ఆర్ హెడ్ కేవీవీవైఎస్ నారాయణ, గుల్లలపాలెం గ్రామ పెద్దలు, కుంచమ్మ కాలనీ, శ్రీరాం నగర్, కోడి పందేలు దిబ్బ గ్రామ పెద్దలు, పాఠశాల విద్యా ర్థులు, స్థానిక నాయకులు కోరాడ శ్రీనివాస్ రావు, టీడీపీ వార్డు అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ పేరుతో మోడీ ప్రభుత్వం వేధిస్తోంది

- ఏఐసీసీ అధికార ప్రతినిధి గురుదీప్ సింగ్ సప్పల్



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 20 :** అప్రజాస్వామిక విధానాలను ప్రతిపక్ష నేత ప్రశ్నించకుండ ఉండడానికి నేషనల్ హెరాల్డ్ పేరుతో కేసులు పెట్టి మోడీ ప్రభుత్వం వేధిస్తుందని ఏఐసీసీ అధికార ప్రతినిధి గురుదీప్ సింగ్ సప్పల్ ఆరోపించా రు. జగదాంబ సెంటర్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పేరుతో పెట్టిన కేసు తప్పుడు కేసు అని, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ప్రశ్నించకూడదనే రాహుల్ తో పాటు సోనియా గాంధీ పై కేసులు పెట్టారని విమర్శించారు. ఇందులో ప్రభుత్వ సంస్థ డబ్బులు దుర్వినియోగం జరగలేదని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల నిధులతో నేషనల్ హైరాల్డ్ పత్రిక నడుస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్న వారిపై ఈడి, సిబిఐ, సిఐడి, ఐటీ, ఎన్ ఐ ఏ సంస్థలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. సోనియాగాంధీని 12 గంటల పాటు, రాహుల్ గాంధీని ఎనిమిది గంటల పాటు ఈడి అధికారులు తమ కార్యాలయంలో అనధికారికంగా విచారించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ లో ఎటువంటి మనీ లాండరింగ్ జరగలేదని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ కాంగ్రెస్ పార్టీ దని, సేవా కార్యక్రమం దృష్టితో స్వాతంత్ర ఉద్యమ కాలంలో స్థాపించబడిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా కావాలని మోడీ ప్రభుత్వం నేషనల్ హెరాల్డ్ పేరుతో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలను వేధిస్తుందన్నారు. గత 12 ఏళ్లుగా మోడీ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతుందని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి కూడా అలాగే ఉందని, ఎవరికి ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గ్రామాల్లోని ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com